01 page 12_01 page 12.qxd 12-04-2026 PM 11:09 Page 1

కర్నూలు | నంద్యాల
వార్త
13 ఏప్రిల్ 2026 సోమవారం పేజీలు 4

## ప్రజల అర్జీలు స్వీకరించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

**- సమస్యల త్వరిత పరిష్కారానికి ఆదేశాలు**




**బనగానపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం వచ్చిన అర్జీలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు బనగానపల్లె పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. న్యాయబద్ధమైన సమస్యల విషయంలో సంబంధిత అధికారులతో అక్కడికక్కడే ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి స్పందించిన తీరుకు బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# మున్సిపల్ నీటిలో..కల్తీ..!

**: ప్రజల ఆరోగ్యంపై ముప్పు!**
**: ఫిల్టర్ నీటిలో ఉప్పు నీటి బోరు..**



**ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో తాగునీటి సరఫరా వ్యవస్థపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తుంగభద్ర దిగువ కాలువ నుంచి సమృద్ధిగా నీరు అందే ఈ పట్టణంలో, శుద్ధజలంగా అందాల్సిన నీరు మధ్యలోనే కల్తీ అవుతూ ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టుతోంది. అన్ని వసతులు ఉన్నప్పటికీ, నిర్లక్ష్యపు పాలన కారణంగా ప్రజలు కలుషిత నీటిని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమ్మర్ స్టోరేజ్ చెరువుల నుంచి గుడికల్ రోడ్‌లోని ఫిల్టర్ స్టోరేజ్ ప్లాంట్‌కు నీరు చేరుతుంది. అక్కడ శుద్ధి చేసిన తరువాత పట్టణానికి సరఫరా చేయాల్సి ఉంటుంది. అయితే ఈ ఫిల్టర్ నీటిలోకి మధ్యలోనే ఉప్పు బోరు నీటిని కలుపుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ఉన్న నాలుగు ఇంచుల బోరును ప్రధాన పైప్‌లైన్‌కు అనుసంధానం చేయడం వల్ల, 24 గంటలు ఆఉప్పు నీరు ఫిల్టర్ నీటితో కలుస్తోంది. దీని ఫలితంగా శుద్ధి చేసిన నీటి నాణ్యత పూర్తిగా దెబ్బతింటోందని ప్రజలు అంటున్నారు. ఈ కల్తీ నీరు 11వ వార్డులోని సాలార్ వాటర్ వర్క్స్ పంపు హౌస్‌కు చేరి, అక్కడి నుంచి మారెమ్మ కొండపై ఉన్న నిల్వ ట్యాంక్‌కు పంపబడుతోంది. అనంతరం మూగతి పేట, లక్ష్మీపేట, సొగనూర్ రోడ్, చాకలి వీధి, ఎస్సీ కాలనీ, గోనెగండ్ల రోడ్, ఖబరస్తాన్ కొట్టాల తదితర ప్రాంతాలకు సరఫరా అవుతోంది. అంటే సగం పట్టణం ఈ కలుషిత నీటినే వినియోగిస్తున్న పరిస్థితి నెలకొంది. గతంలో ఈ సమస్యపై ప్రజలు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ, కొంతకాలం మాత్రమే చర్యలు తీసుకుని మళ్లీ అదే పరిస్థితి కొనసాగుతోందని ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా గత రెండు సంవత్సరాలుగా ఈ కల్తీ నీటి సరఫరా నిరాటంకంగా సాగుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇది ఉన్నతాధికారులకు తెలిసే జరుగుతోందనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. మరోవైపు, పట్టణంలో సరఫరా అవుతున్న నీటి నాణ్యతపై క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించాల్సిన మున్సిపల్ అధికారులు తమ బాధ్యతలను నిర్వర్తించడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. నీటి నమూనాలను సేకరించి పరీక్షించడం, శుద్ధి స్థాయిని నిర్ధారించడం, ప్రజలకు నివేదికలు అందించడం వంటి ప్రాథమిక చర్యలు కనిపించడం తక్కువ అని ప్రజలు అంటున్నారు. దీనివల్ల నీరు శుద్ధమా కాదా అన్న అనుమానంతోనే ప్రజలు జీవిస్తున్నారు. ఈ కల్తీ నీటిని తాగడం వల్ల ప్రజలు అనేక రకాల వ్యాధులకు గురవుతున్నారు. ముఖ్యంగా డయేరియా, టైఫాయిడ్, కలరా, జాండిస్, వాంతులు, జీర్ణ సమస్యలు, కడుపు నొప్పులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదేవిధంగా చర్మ వ్యాధులు, అలర్జీలు, దద్దుర్లు వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ఉప్పు నీటి ప్రభావంతో దీర్ఘకాలంలో కిడ్నీ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని తెలుస్తోంది. కల్తీకి కారణమైన బోరు లైన్‌ను వెంటనే తొలగించడం, ఫిల్టర్ ప్లాంట్ల పనితీరును పర్యవేక్షించడం, ప్రతి ప్రాంతంలో నీటి పరీక్షలను క్రమం తప్పకుండా నిర్వహించడం, ప్రజలకు నీటి నాణ్యతపై పారదర్శక నివేదికలు ఇవ్వడం, బాధ్యులపై చర్యలు తీసుకోవడం వంటి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఎమ్మిగనూరు పట్టణం కర్నూలు జిల్లాలో నీటి కొరత లేకుండా రెండు పూటల నీళ్లు అందించే పట్టణంగా ప్రత్యేక గుర్తింపు పొందింది. అలాంటి పట్టణంలో కల్తీ నీరు సరఫరా కావడం ప్రజలను తీవ్రంగా కలచివేస్తోంది. నీళ్లు ఇస్తున్నామన్న సంతృప్తి కాదు.. శుద్ధమైన నీళ్లు ఇవ్వాలి. మా ఆరోగ్యం పట్ల బాధ్యత ఎవరిది?అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు.

# ఆకలో.. రామచంద్రా..!

- ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతుల అవస్తలు
- చేతులెత్తేసిన స్వచ్ఛంధ సంస్థలు
- అస్పత్రిలో అరకొర వసతులతో గర్భిణీల భాధలు
- అన్న క్యాంటిన్ నుండి ఏర్పాటు చేయాలని వినతి



**ఆకలో రామచంద్రా అంటూ ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అరకొర ఆదుకునే స్వచ్ఛంద సంస్థలు చేతులెత్తేశాయి.దీంతో ఆసుపత్రి పరిసర ప్రాంతంలో అల్పాహారం కూడ దొరకని పరిస్థితి.**




**నందికొట్కూరు,ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** నందికొట్కూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతి నెల 9వ తేదీన నియోజకవర్గం పరిధిలోని పగిడ్యాల, జూపాడుబంగ్లా, పాముల పాడు, కొత్తపల్లి, మిడుతూరు, నందికొట్కూరు మండలాల నుండి వివిధ పరీక్షలు, చికిత్స కోసం వందల సంఖ్యలో గర్భిణీలు, బాలింతలు వస్తున్నారు. స్కానింగ్, రక్త పరీక్షలు చేయించుకొని డాక్టర్‌ను సంప్రదించి చికిత్స పొందాలంటే తీవ్ర జాప్యం అవుతుండడంతో ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్ర అయిదు గంటల వరకు ఉన్న గర్భవతులకు కనీసం అల్పాహారం కూడ దొరకని పరిస్థితి, పట్టణానికి ఆసుపత్రి దూరంగా ఉండడంతో వెళ్ళి రావడానికి రూ.100లు ఆటో చార్జీలు భరించాలి, ముందే అంతంత ఆర్థిక పరిస్థతులతో వచ్చిన మహిళలు ఆకలితో అలాగే డాక్టర్ దగ్గర చికిత్స పొంది వెళుతున్నారు. ఆకలి అవస్థలు చూచి జవ్వాజి సుంకన్న సేవా సమితి తో పాటు స్వచ్ఛంద సంస్థలు దాతల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భవతులకు, బాలింతలకు అన్ని రకాలతో కూడిన మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి అందరి ప్రశంసలు అందుకున్నారు. అయితే హఠాత్తుగా స్వచ్ఛంధ సంస్థలు గత కొని నెలలుగా చేతులెత్తేయడంతో గర్భవతుల, బాలింతల భాధలు వర్ణనాతీతం, డబ్బు పెట్టి కొనాలన్న ఏమి దొరకవు, బయటి వెళ్ళాలంటే ఉన్న ఒక్క గైనకాలజిస్టు డాక్టర్ ఎప్పుడు పిలుస్తారో తెలియని పరిస్థితి, దీంతో ఆకలి కేకలతో అన్ని భరిస్తూ చికిత్సలు పొందుతున్నారు. ప్రభుత్వ అధికారులు కాని పాలకులు కాని స్పందించి చికిత్స కోసం వచ్చే గర్భవతులకు, బాలింతలకు కనీసం అన్న క్యాంటీన్ ద్వారా అయిన ప్రతి నెల గర్భిణీలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని, అలాగే ఆసుపత్రిలో గర్భవతులు, బాలింతలు కూర్చొనేందు కనీస వసతులు ఏర్పాటు చేయాలని, పరీక్షల కోసం వారు పడుతున్న భాధలు వర్ణణాతీమని, వారి కోసం బెంచీలు, మంచి నీటి వసతి ఏర్పాటు చేయాలని పలువురు కోరారు.

## కనిగిరిలో శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయం ప్రారంభోత్సవం

**ముఖ్యఅతిథిగా మంత్రి టీజీ భరత్ గుప్తా**



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కనిగిరిలో శ్రీ వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయం ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీజీ భారత్ గుప్తా హాజరై ఆలయాన్ని ప్రారంభించారు. భక్తుల సందడి మధ్య వేదమంత్రాల నడుమ ఆలయ ప్రారంభం జరిగింది. ఈ వేడుకలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు , ఇల్లూర్ లక్ష్మయ్య , దేవికి వెంకటేశ్వర్లు , సుబ్బారాయుడు , సోమిశెట్టి నవీన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. వారు ఆలయ నిర్మాణానికి సహకరించిన దాతలను అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, ఈ ఆలయం ప్రాంతీయ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీశైల క్షేత్రంలో భక్తజన సందోహం..!



**శ్రీశైలం ప్రాజెక్ట్ ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో ఆదివారం నాడు భక్తులతో కిక్కిరిసిపోయింది.ఆలయ క్యూలైన్లన్నీ నిండిపోయాయి. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీశైలం తరలివచ్చారు.ఈ క్రమంలోని శ్రీశైలం రహదారులన్నీ వాహనాలతో నిండుకున్నాయి. అదేవిధంగా శ్రీశైలం కు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ముందుగా తమ మొక్కులను తీర్చుకునేందుకు పాతాళ గంగలో పుణ్యస్నానాలు ఆచరించి తలనీలాలు సమర్పిస్తూ ఉన్నారు. తదుపరి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం కొరకు క్యూలైన్ల వద్దకు చేరుకున్నారు.భక్తులకు ఇబ్బంది లేకుండా దేవస్థానం అల్పాహారం, మంచినీరు, అందించడం జరుగుతుంది. ఆలయ క్యూ లైన్ లన్నీ నిండిపోవడంతో మల్లన్న దర్శనం ఆలస్యంగా సాగుతుంది.మల్లన్న దర్శన భాగ్యం కొరకు వచ్చిన భక్తులు కు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా దేవస్థానం కార్యనిర్వాహణాధికారి ఎం. శ్రీనివాసరావు ఏర్పాట్లపై అధికారులను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటూ సిబ్బందికి తగు సూచనలు చేయడం జరుగుతుంది.



## నంద్యాల జిల్లాలో.. దారుణం..!

**: ఆస్తికోసం అన్నను కడతేర్చిన తమ్ముడు**

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాఆళ్లగడ్డ మండలంలోని ఆర్ కృష్ణాపురంలో ఆస్తి వివాదం ఘోర హత్యకు దారితీసింది. ఎస్సీ కాలనీకి చెందిన ఏసేబుకు ఐదుగురు కుమారుడు వారు ఆస్తి పంచుకునే విషయంలో కొంతకాలంగా తరచు గొడవపడుతూ ఉన్నారు. శనివారం రాత్రి కుటుంబంలో మరోసారి వాగ్వివాదం చోటుచేసుకుంది. మాటల తగాదా ఘర్షణగా మారింది. తమ్ముడు విజయరాజు ఆవేశంతో రోకలి బండతో అన్న దైవభక్తుడు (40)పై దాడిచేశాడు. తీవ్రంగా గాయపడిన దైవభక్తుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈఘర్షణను అడ్డుకునేందుకు ప్రయత్నించిన మరో ఇద్దరు అన్నదమ్ములు కూడ గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఆళ్లగడ్డ రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డకు తరలించారు. నిందితుడు విజయరాజుపై కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



## లలితా మాత అమ్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో టిజీ వేంకటేష్.

**కర్నూలు సీటీ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామం సమీపంలో శ్రీ సద్గురు దత్త కృపాలయం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ లలితా మాత అమ్మవారి ఆలయంలో అమ్మవారి విగ్రహా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం లో రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సద్గురుదత్త కృపాలయం వ్యవస్థాపకులు శ్రీ చంద్రశేఖర్ రెడ్డి గురూజీ దంపతులతో పాటు సంస్థ అధ్యక్షుడు మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణం అమ్మవారి



విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సద్గురు దత్త కృపాలయం వ్యవస్థాపకులు చంద్రశేఖర్ రెడ్డి గురూజీ రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ కు వివరించారు. దేవాలయం ఇరుపక్కల శ్రీ సద్గురుదత్త కృపాలయం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న భవనాలను రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పరిశీలించారు ఇందులో నిర్మిస్తున్న సేవా భవనంతో పాటు వృద్ధాశ్రమానికి సంబంధించిన భవనాల వివరాలను గురించి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ శ్రీ లలితా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు శాంతి సౌభాగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. శ్రీ సద్గురు దత్త కృపాలయం చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు.

## యాగంటిలో రూ. 5.08 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

**- మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

**బనగానపల్లె, ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ప్రముఖ శైవక్షేత్రం యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయం పరిధిలో భక్తుల సౌకర్యార్థం రూ. 5.08 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదివారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వివిధ నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. మంత్రి వివరాల ప్రకారం, రూ. 3.30 కోట్ల వ్యయంతో 16 గదులు, రెండు డార్మిటరీలు, 8 దుకాణాల సముదాయం నిర్మించనున్నారు. అదనంగా, రూ. 1.25 కోట్లతో నిత్య అన్నదాన సత్రం, రూ. 29 లక్షలతో లడ్డూ కౌంటర్, రూ. 24 లక్షలతో క్యూ లైన్ షెడ్ నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గత ఏడాది 2025 ఏప్రిల్ 1 నుండి 2026 మార్చి 31 వరకు ఆలయానికి రూ. 5.57 కోట్ల ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వ కాలంలో 2021-2024 సుమారు రూ. 7 కోట్ల ఆదాయం వచ్చినప్పటికీ, ఆ నిధుల వినియోగంపై స్పష్టత లేదని విమర్శించారు. ప్రస్తుతం ఆలయ అభివృద్ధి పనులు పారదర్శకంగా జరుగుతున్నాయని, భక్తుల సౌకర్యాల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 10 ఎకరాల్లో పార్కింగ్ స్థలం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పార్కింగ్ స్థలం విషయంలో కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారని, అభివృద్ధి పనులను అడ్డుకోవడం సరికాదని అన్నారు. అధికారులను బెదిరించడం తగదని హెచ్చరించారు. త్వరలో చేపట్టిన అన్ని పనులను పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పాండురంగారెడ్డి, చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి, అర్చకులు, సిబ్బంది, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## గజదొంగలపై నిఘా.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు : జిల్లా ఎస్పీ

**: క్రికెట్ బెట్టింగ్ లపై విస్తృతంగా లాడ్జిలు హోటల్లు సోదాలు**
**: నేర చరిత్రను అరికట్టడంలో ఆత్మకూరు పోలీసులకు ఉత్తమ అవార్డులు**






**ఆత్మకూరు ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరన్ ఐపీఎస్ ఆదేశాలతో ఆత్మకూరు డి.ఎస్.పి ఆర్. రామాంజి నాయక్ పర్యవేక్షణలో పోలీస్ సేవకులు గా జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రత్యేక అవార్డులు అందుకున్న ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ. మహేశ్వర్ రెడ్డి, ఎస్ఐ, వెంకటనారాయణ రెడ్డిలు ప్రజల్లో పోలీస్ శాఖలో ప్రత్యేక స్థానాన్ని దక్కించుకున్నారు పట్టణంలో జరుగుతున్న అరాచకాలు, నేరాలు, ట్రాఫిక్ నియంత్రణ, చీకట్లో జరిగే దందాలపై ప్రత్యేక నిగా ఉంచి ఎప్పటికప్పుడు నేరగాళ్ల గుండెల్లో ఆత్మకూరు పోలీసులు దడలు పుట్టిస్తున్నారు పట్టణంలో లాడ్జింగ్ లు హోటల్లు టీ స్టాళ్ల పలు ప్రదేశాలలో అక్రమ వ్యాపారాలపై ఏకధాటిగా దాడులు తనిఖీలు నిర్వహిస్తూ పోలీస్ సేవల్ని ప్రజలకు విస్తృతంగా కొనసాగిస్తున్నారు దొంగలతో నష్టపోయిన బాధితులకు రికవరీ సొమ్మును తిరిగి ఇచ్చే విధంగా పోలీస్ సేవల్ని అందిస్తున్నారు ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో డీఎస్పీ రామంజి నాయక్ పర్యవేక్షణలో శాంతి భద్రతలపై ప్రత్యేక నిగా ఉంచి మాదకద్రవ్యాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ పట్టణాలలో గ్రామాలలో యువతకు చెడు అలవాట్లకు బానిసలు కాకుండా యువత జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఎన్నో కార్యక్రమాలను చేపడుతున్నారు కార్డెన్ సెర్చ్ కార్యక్రమాలతో ప్రతివారం పోలీస్ సబ్ డివిజన్లో పరిధిలో ఆత్మకూరు ప్రాంతంలో అనుమానిత ఇల్లులు. రౌడీ షీటర్ల పై నిఘా గంజాయి, నాటు సారా, డ్రగ్స్, క్రికెట్ బెట్టింగ్ లపై ప్రత్యేక చొరవ తో తదితర వాటిపై పోలీసులు ప్రత్యేక దాడులు తనిఖీలు కొనసాగిస్తూనే ఉన్నారు ఈ నేపథ్యంలోనే ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో సిఐలు, ఎస్ఐలు, ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఉత్తమ అవార్డుల పురస్కారం అందుకోవడంపై ప్రజలు పోలీస్ శాఖ ఉన్నతాధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విద్యార్థినీలు విద్యతోపాటు క్రీడలలో కూడా రాణించాలి : ఎమ్మెల్యే కోట్ల

**డోన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** బాలికలు విద్యతో పాటు క్రీడలలో నైపుణ్యం కనపర్చాలని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు ఆదివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో క్రీడాభారతి ఆధ్వర్యంలో అండర్ 14 జిల్లా స్థాయి బాల బాలికల కబడ్డీ టోర్నమెంటును ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఎమ్మెల్యే సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిలు చదువుతోపాటు క్రీడల్లో కూడా నైపుణ్యం కనపర్తి కబడ్డీ వంటి దేశ క్రీడలను మన సంస్కృతిని ప్రభుత్వం ఇస్తున్నాయని పేర్కొన్నారు శారీరక ఆరోగ్యంతో



పాటు మానసిక ధైర్యం సహనాన్ని పెంపొంది స్తాయని తెలిపారు జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి జాతీయ స్థాయిలకు ఎదుగుతారని ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విహెచ్పి ప్రాంత సమావేశంలో.. ఎమ్మెల్యే

**ఆదోని ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్రప్రదేశ్ ప్రాంత సమావేశంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి మాట్లాడుతూ నిరంతరం కార్యకర్తల ఇళ్లకు వెళ్ళి వారి బాగోగులు తెలుసుకుంటూ, హైందవ ధర్మ ప్రచారం చెయ్యాలని కోరారు. హైందవ ధర్మం నిత్య నూతనం సత్య సనాతనం అని తెలియజేశారు, అనంతరం ప్రాంతవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి వచ్చిన ప్రతి నిధులతో పరిచయం చేసుకుని , వారితో చర్చించారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి జాతీయ, ప్రాంత




అధికారులు పాల్గొని కార్యకర్తలను దిశానిర్దేశం చేశారు. విహెచ్పి రాష్ట్ర, జిల్లా నాయకులు తూముకుంట ప్రతాపరెడ్డి, ప్రాణేష్, బసవన్న గౌడ్, హనుమంత్ రెడ్డి, వీరన్న రావు, పొంగే పంపాపతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మిగనూరు పశువుల సంతలో సౌకర్యాల కొరత..

: కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన..



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఖాసీంవలి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆదివారం జరిగే పశువుల సంతకు రాష్ట్రంతో పాటు కేరళ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వ్యాపారులు తరలి వస్తారని తెలిపారు. ఈ సంతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నప్పటికీ, వ్యాపారులకు కనీస సౌకర్యాలు లేకపోవడం తీవ్ర అసౌకర్యానికి దారి తీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవికాలంలో తాగునీరు, నీడ వంటి ప్రాథమిక సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. సంతకు వచ్చే ప్రజలు, పశువులకు సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా పశువుల సంత నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ఉన్న రహదారి పూర్తిగా దెబ్బతిని రాకపోకలకు అనుకూలంగా లేకపోవడం మరో ప్రధాన సమస్యగా మారిందన్నారు. గంజల రోడ్డును పలుమార్లు మరమ్మత్తు చేయాలని కాంగ్రెస్ నాయకత్వంలో మున్సిపల్ కమిషనర్‌కు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులు దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతుండగా, విద్యార్థులు, స్థానిక ప్రజలు కూడా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి పశువుల సంతలో సౌకర్యాలు కల్పించడంతో పాటు, దెబ్బతిన్న రహదారిని వెంటనే మరమ్మత్తు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరఫున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏఐటియుసి మహాసభను విజయవంతం చేయండి



**కొత్తపల్లి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఏప్రిల్ 14న జైకిసాన్ పార్కులో జరుగు ఏఐటీయుసీ ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి జీతం వెంకటశివుడు తెలిపారు. ఆయన ఆదివారం మండల కేంద్రమైన కొత్తపల్లిలో సీపీఐ, ఏఐటీయుసీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులందరు సంఘటితంగా పోరాడి తమ హక్కులు సాధించుకునేందుకు తలపెట్టిన ఈ మహాసభల్లో ప్రతిఒక్కరు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఏఐటీయుసి నాయకులు భీమలింగం, రైతుసంఘం కార్యదర్శి మోక్షుదు, లింగమయ్య, అంజి, గోవిందు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాళికామాత ఆలయ కమిటీ నూతన అధ్యక్షులుగా వై శ్రీనివాసచార్యులు




**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కాళికామాత ఆలయ కమిటీ నూతన అధ్యక్షులుగా యుద్దనపూడి శ్రీనివాసచార్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక విశ్వరూపానగర్‌లోని కాళికామాత ఆలయంలో ఆలయ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాళికామాత దేవస్థానం కమిటీకి నూతన అధ్యక్షులుగా ప్రముఖ శిల్పి యుద్దనపూడి శ్రీనివాసాచార్యులును కమిటీ సభ్యులు, విశ్వబ్రహ్మణ సంఘం సభ్యులు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులు శ్రీనివాసాచార్యులు మాట్లాడుతూ అధ్యక్షుడిగా నాపై ఉంచిన నమ్మకాన్ని, బాధ్యతను విస్మరించకుండా అందరిని కలుపుకొని దేవస్థానం అభివృద్ధికి పాటుపడగలనని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కోటేశ్వర్‌రావు ఆచార్యులు, పెద్ద సుబ్బయ్య ఆచార్యులు, బాణాల గోపాల్ ఆచార్యులు, కమిటీ సభ్యులు సురేష్ ఆచార్యులు, విజయ్‌కుమార్ ఆచార్యులు, రాంమోహన్ ఆచార్యులు, యాడికి గోపాలచారుయలు, గుల్లకుంట సుబ్బయ్య ఆచారుయలు, చిన్నపుల్లయ్య ఆచార్యులు, హరికృష్ణ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వరుని సన్నిధిలో సిఎండి పూజలు




**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** మహానందీశ్వరస్వామి వారి సన్నిధిలో విద్యుత్‌శాఖ సీపీడీసీఎల్ విజయవాడ డివిజన్ సిఎండి పుల్లారెడ్డి శనివారం ఉదయం పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనార్థమై వచ్చిన ఆయనకు ఆలయ ముఖమండపం వద్ద సూపరింటెండెంట్ నీలకంటేశ్వరరాజు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అనవాయితీ ప్రకారం వేదపండితులు రవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంతశర్మల ఆధ్వర్యంలో కండువా కప్పి స్వామివారి చిత్రపటంతో పాటు ప్రసాదాలను అందేశారు. ఆయన వెంట మహానంది మండల విద్యుత్‌శాఖ ఏఈ ప్రభాకర్‌రెడ్డి, సూపరింటెండెంట్ శశిధర్‌రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, విద్యుత్‌శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డిప్యూటి ఎమ్మార్వో వివాహా వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నాయకులు



**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల కేంద్రంలో డిప్యూటి తహశీల్దార్‌గా పనిచేస్తున్న విశ్వతేజ, రుచితల వివాహానికి ఆళ్లగడ్డ పట్టణంలోని మహాలక్ష్మి కళ్యాణమండపంలో జరిగిన వివాహా వేడుకల్లో కొలిమిగుండ్ల మండల టీడీపీ నాయకులు పాల్గొని ఆశీర్వదించారు. ఈవివాహా వేడుకల్లో కొలిమిగుండ్ల సింగిల్‌విండో అధ్యక్షుడు అంబటి వివేకానందరెడ్డి, తెలుగుయువత అధ్యక్షుడు గొంగటి ఉశేన్‌రెడ్డి, మండల టీడీపీ ప్రచార కార్యదర్శి శివరామిరెడ్డి, యశ్వంత్‌రెడ్డిలు పాల్గొన్నారు.


# వివాహ వేడుకల్లో టీడీపీ నాయకుల సందడి



**హొళగుంద, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో అల్లదుమని కుటుంబ వివాహ కార్యక్రమాలతో పాటు మార్లమడికి బోయ వెంకటేష్ కుమారులు వివాహ వేడుకలు, ముద్దటమాగి, హొళగుంద అచ్చొల్లి సిద్ధిక్‌సాబ్ తమ్ముడి కుమారుడి వివాహ వేడుకలు, హొళగుందలో సులువాయి కరీంసాబ్ కుమారుడి వివాహ వేడుకలు ఆదివారం జరిగాయి. ఈ వివాహ వేడుకల్లో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం వెంకట శివప్రసాద్, మండల సీనియర్ నాయకులు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గోవిందగౌడ్, ఆలూరు మాజీ మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షుడు ఎస్.పంపాపతి, మండల మైనార్టీ టీడీపీ సెల్ అధ్యక్షుడు ముల్లా మోయిన్, టీడీపీ సీనియర్ నాయకులు దిడ్డి మల్లయ్య, సిందువాలం మల్లికార్జున, చిన్నహ్యాట సూరన్నలు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. అనంతరం వధూవరుల తల్లిదండ్రులు టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం వెంకట శివప్రసాద్, మండల సీనియర్ నాయకులు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గోవిందగౌడ్‌కు పూలమాలలు, దుశ్శాలువాలు వేసి సన్మానించారు.

# శిలా ఫలకంపై చిందులు.. ఒకే పార్టీలో విబేధాలు

– శిలా ఫలకం ఏర్పాటును అడ్డుకున్న అధికారి



**మద్దికెర, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెర మేజర్ గ్రామ పంచాయతీలో శిలాఫలకం ఏర్పాటు చేయడంపై ఒకే పార్టీలో ఉన్న పంచాయతీ మాజీ ప్రజాప్రతినిధులు చిందులు వేస్తున్న ఘటన ప్రతిఒక్కరి నోట పలుకుతూనే ఉంది. పదవులు అయిపోయినప్పటికీ శిలాఫలకంఐ పేర్లు కింద ఉన్నాయన్న ప్రస్తావనతో ఒకే పార్టీలో ఉన్న మాజీ ఉప సర్పంచు చిందులు వేస్తున్నారు. ఈనెల 2వ తేదీన గ్రామ పంచాయతీ ఆవరణలో శిలాఫలకం ఏర్పాటు చేయగా అందులో గతంలో మాజీ ఉప సర్పంచిగా పనిచేసిన వారి పేరు శిలాఫలకంలో వార్డు నంబర్ల వరుస సంఖ్యలో ఉంది. ఉప సర్పంచ్‌గా పనిచేసిన నా పేరు ప్రస్తుత ఉప సర్పంచ్ పక్కనే ఉండాలని అప్పుడు ప్రస్తావించడం జరిగింది. అయితే అప్పుడు పట్టించుకున్న దాకలాలు లేవు. ఉప సర్పంచ్‌గా పనిచేసిన ముష్టురు ప్రమీల వర్గం వారు నూతన శిలాఫలకం చేయించుకుని పంచాయతీ ఆవరణలో పెట్టడానికి సిద్ధపడ్డారు. అయితే అక్కడున్న అధికారి అడ్డుకోవడంతో కొంత వాగ్వాదం జరిగింది. ఆ అధికారి కొంత సమయం అడగడం జరిగింది. అధికారి శిలాఫలకాన్ని పంచాయతీ ఆవరణలో పెట్టియకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లడానికి కూడా వెనుకాడబోమని ఆ అధికారికి ఈ వర్గం వారు తెలిపినట్లు గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఒకటి అంగన్వాడి కార్యకర్త , 10 అంగన్వాడి హెల్పర్ పోస్టులు భర్తీకి ఏర్పాట్లు..

: సిడిపిఓ సంసద్ బేగం..

**డోన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** డోన్ నియోజకవర్గం లో అంగన్వాడి సెంటర్లలో ఖాళీగా ఉన్న సెంటర్లకు పోస్టులను భర్తీ చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సిడిపిఓ సంసద్ బేగం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొచ్చెరు గ్రామంలో రెండో సెంటర్లో అంగన్వాడి కార్యకర్త ఒకటి ఓసి ఓపెన్ క్యాటగిరి అంగన్వాడి హెల్పర్ పోస్టులు సిహెచ్ మల్కాపురం బిసి సి తిరునాంపల్లి ఈ డబ్ల్యూ ఎస్ దొరపల్లి 2 ఎస్టి ప్యాపిలి మండలంలోని పి ఆర్ పల్లి ఒకటి ఓసి పి ఆర్ పల్లి బి సి ఈ రాచర్ల ఒకటి ఓసి రాచర్ల 2 ఎస్సీ 3 మెట్టుపల్లి ఒకటి ఓసి మాధవరం రెండు బిసి ఏ బేతంచర్ల మండలం ఆర్‌ఎస్ రంగాపురం ఒకటి బి సి బి అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు కావలసిన అర్హతలు అభ్యర్థులు తప్పనిసరిగా పదో తరగతి ఉండవలెను 1 7 2025 నాటికి 21 సంవత్సరముల వయసు నుండి 35 సంవత్సరాల లోపు ఉన్నవారికి అర్హతని ఆమె పేర్కొన్నారు అదేవిధంగా అభ్యర్థులు వివాహేతురాలుగా ఉండి స్థానికరాలుగా ఉండవలెను ఎస్సీ ఎస్టీ జనావాస ప్రాంతాలలో అభ్యర్థిని లు 21 సంవత్సరాలు నిండినవారు లేనిచో దిగువ వయసు 18 సంవత్సరాల నిండిన వారిని పరిగణలోకి తీసుకొనబడును జత పరచవలసిన ధ్రువ పత్రములు పుట్టిన తేదీ వయసు ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఎస్ సి అభ్యర్థిని లు ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య ఏడో తేదీ 18 4 25 ప్రకారము ఏ గ్రూపునకు వర్తిస్తుందో ప్రకారము ధ్రువీకరణ పత్రం లేటెస్ట్ గా జతపరచవలెను విద్యార్హత ధ్రువీకరణ పత్రం ఎస్ఎస్సి మార్క్ లిస్ట్ టిసి మరియు ఎస్ ఎస్ లోపు ఎక్కువ తరగతి చదివిన మార్క్ లిస్టు మరియు టిసి జతపరచవలెను అదేవిధంగా నివాస స్థలం ధ్రువీకరణ పత్రం వితంతు అయినచో భర్త మరణ ధ్రువీకరణ పత్రం అందజేయాలి వికలాంగులైనచో సదర్ వారు జారీ చేసిన పీహెచ్ సర్టిఫికెట్లు జతపరచవలనని తెలిపారు ఆధార్ కార్డు రేషన్ కార్డులు ఈనెల 14వ తేదీ నుండి 23 4. 26 సమర్పించుకోవాలని తెలిపారు.

# కేఎంసిలో జనరల్ మెడిసిన్ జోనల్ సీఎంఇ మెడిసిన్ విభాగంలో లేటెస్ట్ అప్డేట్స్‌పై చర్చ



**కర్నూలు హాస్పిటల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**
కర్నూలు మెడికల్ కాలేజీలో జనరల్ మెడిసిన్ విభాగం ఆధ్వర్యంలో ఆదివారం జోనల్ స్థాయి సీఎంఇ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ ఎడియంఇ డా. సుధాకర్ హాజరయ్యారు. కర్నూలు, నంద్యాల, అనంతపూర్ జిల్లాల నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందిన జనరల్ మెడిసిన్ పీజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సదస్సులో సాధారణ రోగాలు, నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్, మెటబాలిక్ డిస్ ఫంక్షన్, క్యాన్సర్ చికిత్స వంటి అంశాలపై నిపుణులు సమగ్రంగా చర్చించారు. ఆధునిక వైద్య విధానాలు, తాజా చికిత్సా పద్ధతులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని ఏపీఎంసీ అబ్జర్వర్ డా. వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ డా. శ్రీరాములు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. శ్రీలక్ష్మి, డా. రవి కళాధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే డా. శివప్రసాద్, డా. మోహన్ రెడ్డి, డా. సాయి సంపత్ కుమార్ తదితర నిపుణులు పాల్గొని ఆరోగ్య సమస్యలపై తాజా సూచనలు అందించారు.

# వెల్దుర్తిలో ఈనెల 16న ఉచిత కంటి వైద్య శిబిరం


**వెల్దుర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :**
స్థానిక తెలుగుదేశం పార్టీ( సుబ్బరాయుడు) కార్యాలయంలో హెల్పింగ్ హ్యాండ్స్ సేవా సంస్థ గౌరవ అధ్యక్షులు కొరపోలు నాగేంద్ర ప్రసాద్ తల్లిదండ్రులు నారాయణ శర్మ, అన్నపూర్ణమ్మ కొరపోలు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు స్వయంప్రభ సహాయ సహకారాలతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని ఆ సొసైటీ అధ్యక్షుడు హరిసింహానాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సేవా సంస్థ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత స్వయంప్రభ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాలో ఉత్తమ కంటి వైద్యురాలుగా పేరున్న డాక్టర్ లక్ష్మీప్రసన్న ఈ శిబిరానికి రానున్నారన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకుని మీ కంటిని సంరక్షణ చేసుకోవాలని సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్నారని తెలిపారు.

# సేంద్రియ ఎరువులను వాడండి..



**వెల్దుర్తి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** సేంద్రియ ఎరువులను వాడి అధిక దిగుబడులను సాధించండి అని బయో ఫ్యాక్టర్ కంపెనీ ఉద్యోగులు రైతులతో అన్నారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం మల్లేపల్లి గ్రామ రైతు వల్లపు రాఘువేంద్రకు చెందిన మొక్కజొన్న తోటలో దాదాపుగా 200 మంది రైతులతో బయో ఫ్యాక్టర్ జీవన ఎరువుల ఉత్పత్తుల పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు ఈ కార్యక్రమానికి హాజరైన కంపెనీ ప్రతినిధులు అన్వర్ భాష, మహమ్మద్ షఫిఉల్లా మాట్లాడుతూ రసాయన ఎరువులను వాడకాన్ని రైతులు పూర్తిగా తగ్గించుకోవాలని ఆ రసాయనం వల్ల భూసారం దెబ్బ తినడమే కాక పండించిన ఆహార ధాన్యాలలో కూడా రసాయనాలు చేరి ఎంతోమంది అనారోగ్యం పాలవుతున్నారన్నారు. బయో ఫ్యాక్టర్ కంపెనీ తయారుచేసిన జీవరసాయన ఉత్పత్తులను వాడాలని సూచించారు. అనంతరం రైతులను వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ధనలక్ష్మి సీడ్స్ దుకాణదారుడు ఈశ్వరయ్య, సిబ్బంది అంజి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు


# విశ్వజ్యోతి బసవేశ్వరుని ప్రతిమకు రూ.65 వేలు విరాళం



**హొళగుంద, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన హొళగుందలో ఈనెల 20వ తేదీన బసవ జయంతిని రోజున విశ్వగురు బసవేశ్వర విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామపెద్దలు నిశ్చయించారు. ఈ మేరకు ఆదివారం విగ్రహ ఏర్పాటుకు ఇటీవల డీఎస్సీలో ఎంపికైన పలువురు ఉపాధ్యాయులు రూ.65 వేలు విరాళంగా అందించారు. విగ్రహాన్ని కొల్లాపూర్ నుంచి గ్రామానికి రాగా భజనతో పురవీధులగుండా విగ్రహం ఏర్పాటు చేయబోయే కట్ట వద్దకు పెద్దలు చేరుకుని మాట్లాడారు. వీరశైవ బాంధవులు అందరూ బసవేశ్వరుని ప్రతిమ ఏర్పాటులో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# రేయిన్ బో నూతన పాఠశాల ప్రారంభోత్సవం..!

: గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం : కరస్పాండెంట్ గోవిందరెడ్డి



**పెద్దకడబూరు,ఏప్రిల్ 12 ప్రభాతవార్త :**
పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో రేయిన్ బో ఇంగ్లీష్ మీడియం నూతన ఉన్నత పాఠశాల సముదాయాన్ని ఆదివారం అట్టహాసంగా ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ రంగారెడ్డి, కరస్పాండెంట్ గోవిందరెడ్డి మరియు పలువురు గ్రామ పెద్దలు చేతుల మీదుగా నూతన భవనాన్ని ప్రారంభించి ఈ సందర్భంగా అర్చకులు ఈశ్వరయ్య స్వామి వేద మంత్రోచ్ఛారణల మధ్య గణపతి పూజ నిర్వహించి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. వేద మంత్రాల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గోవిందరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు పట్టణ స్థాయి విద్యను అందిస్తామన్నారు అలాగే విద్యార్థులలో క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించేందుకు పాఠశాల యాజమాన్యం కృషి చేస్తుందని చెప్పారు. భవిష్యత్తులో విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం మరిన్ని విద్యా కార్యక్రమాలను చేపడతామని వెల్లడించారు ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ కందనాతి నరసప్ప, సాగునీటి సంఘం అధ్యక్షులు చాకలి నారాయణ సిద్ధప్పదని వీరేష్ గౌడ్ నరవ విరుపాక్షిరెడ్డి, వైసీపీ యువజన విభాగం తాలూకా అధ్యక్షుడు నరవ రాజశేఖర్ రెడ్డి, టీడీపీ యువనేత బాపురం ఇంద్రసేనారెడ్డి, వైసీపీ రైతు విభాగం తాలూకా అధ్యక్షుడు కేపీ యల్లప్ప, బాలవికాస్ పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాథ్ రెడ్డి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగి, గ్రామ ప్రజలు పాఠశాల అభివృద్ధిపై ఆనందం వ్యక్తం చేశారు.

# దేవరగట్టులో మాల మల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



**హొళగుంద, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాల మల్లేశ్వరస్వామికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరగట్టులో ఎత్తైన కొండ గుహలో వెలిసిన శ్రీ మాల మల్లేశ్వరస్వామికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఆదివారం, ప్రతి అమావాస్యకు భక్తులు ఆంధ్ర నుంచే గాక కర్ణాటక రాష్ట్రం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేసి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ అర్చకులు తెలిపారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# ఇంటర్మీడియెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంకు



**గడివేముల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** గడివేముల ఈనాడు రిపోర్టర్ బి.శ్యాంసుందర్‌రెడ్డి కుమార్తె బి. శ్రీభారతి గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాలలో నర్సరీ నుంచి పదో తరగతి వరకు చదివి గత సంవత్సరం పదో తరగతిలో 600కు 587 మార్కులు సాధించి గడివేముల మండల టాపర్‌గా నిలిచింది. ఆదివారం తెలంగాణ రాష్ట్రంలో వెలువడిన ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరం ఫలితాల్లో విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ చాటింది. తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ అయాతి కాలేజీలో ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీ గ్రూపులో 470 మార్కులకు గానూ 468 మార్కులు సాధించి తెలంగాణ రాష్ట్రంలోనే స్టేట్ రెండవ ర్యాంకు సాధించింది. తెలంగాణ రాష్ట్రంలో స్టేట్ రెండవ ర్యాంకు సాధించిన బి.శ్రీభారతిని శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం.రామేశ్వరరావు, పాఠశాల ఏఓ ఎం.రాఘవేంద్రరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అభినందించారు.

# పోలీసులు కాలనీలో చోరీ..


: రక్షక భటులకు సవాల్ దొంగలు బాబాయ్ దొంగలు..

: నంద్యాల్లో హడలెత్తిస్తున్న కేటుగాళ్లు



**నంద్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్తప్రతినిధి :**
పట్టణంలో దొంగలు బీవత్సం సృష్టిస్తున్నారు.దేవుడంటే భయం భక్తి లేకుండా ఏకంగా అలయానే టార్గెట్ చేస్తూ పోలీసులు కాలనీలోనే చోరీ చేసి వారికి సవాల్ విసిరి హడల్‌ఎత్తించారు. . నంద్యాల పట్టణంలోని పోలీసు కాలనీలో వెలసిన శ్రీమహాలక్ష్మి అమ్మవారి అలయంలో శనివారము రాత్రిదొంగలు పడి బారీ చోరని చేసి పోలీసులకు సవాల్ విసిరారు.అలయ నిర్వహకులు తెలిపాన వివరాలమేరకు శనివారము రాలతి 7.45నిమిసాలకు పూజల అనంతరము అలయానికి తాళం వేసి రావడము జరిగిందిని చెప్పారు. అయితే రాత్రి పోయిన పిదపి దొంగలు పోలీసులకు సవాల్ విసిరినట్లు అలయంలోకి చోరబడి ముందుగ ఖిసిసి కెమెరాను ద్వంసము చేసి అటు తర్వాత అలయంలోని హుండి ఎత్తుకెళ్లి దానిని ద్వంసము చేసి అందులో ఉన్న నగదకు ఎత్తుకెళ్లారు.ఇటీవల సరుసగా దొంగలను అరెస్టు చేస్తున్న పోలీసులకు దొంగల్ ఏకంగా వారి కాలనీలోనే చరీ వారికి ఒక చిన్న సవాల్ విసిరినట్లు అయింది.


# పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి..



**డోన్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పెన్షనర్లు దాదాపు 36 వేల మంది ఉన్నారని పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డోన్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు అన్నారు ఆదివారం పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన సమావేశంలో పెన్షనర్లను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పి ఆర్ సి లు డిఏలు ప్రభుత్వము చెల్లించి పెన్షనర్లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఎన్టీఆర్ వైద్య సేవ ప్రతి ఆసుపత్రులలో ఏర్పాటుచేసి పెన్షనర్లకు వైద్యం అందించే విధంగా వేసలు బాటు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు గోపాలు రామదాసు రెడ్డి వడ్డే దాసప్ప ఆంజనేయులు శివశంకర్ చెన్నకేశవులు వై లక్ష్మీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కొళ్ళాయి కనెక్షన్‌కు డిపాజిట్‌చేసి 3యేళ్లైనా నీటి వసతికల్పించలేదు..

**: జిఎల్ఎస్ఆర్ ట్యాంకు నుండి వృధాగా నీరు ప్రహిస్తున్నా పట్టించుకువారులేరు..**



**పగిడ్యాల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం వేసవిలో నీటిఎద్దడి తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలనీ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగింది. దీనికి తోటు నీటి ఎద్దడి నివారణకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలనీ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేస్తున్నారు. పగిడ్యాల మండలంలో అధికాలతీరు భిన్నంగావుంది. మండల కేంద్రమైన పగిడ్యాలలో ఉదర్‌బచ్చావద్ద కాలనీవాసులకు నీటివసతి కల్పించేందుకు జిఎల్ఎస్ఆర్ ట్యాంకును నిర్మాణం చేపట్టడం జరిగింది. అయితే జిఎల్ఎస్ఆర్ ట్యాంకునుండి నీరవృధాగా ప్రవహిస్తున్నా పట్టించుకునే నాథుడేలేదు. ప్రధానక రహదారి పక్కనే జిఎల్ఎస్ఆర్ ట్యాంకు ఉంది, నీరు వృధాగా ప్రవహిస్తున్నా వారికి కనబడుతుందో లేదో అర్థం కావడంలేదనీ స్థానికులు పేర్కొంటున్నారు. అదిఅలా వుండగా జిన్ను వీధిలో 20మంది



కొళ్ళాయి కనెక్షన్ కోసం డిపాజిట్ చెల్లించి 3సంవత్సరాలు అయినా కొళ్ళాయి కనెక్షన్ మాత్రం ఇవ్వడంలేదనీ కొళ్ళాయి కనెక్షన్ కోసం డిపాజిట్ చేసిన కేశాలు వాపోయారు. గ్రామ సచివాలయం చుట్టూ కాళ్ళుఅరిగేలా తిరిగినా ఫలితంలేదనీ విచారం వ్యక్తం చేశారు. సమీపంలో ఉన్న కొళ్ళాయిల వద్దకు నీటికోసం వెళ్తే ఎందుకు వచ్చారు తమ కొళ్ళా వద్దకు అనీ మొఖం మీద మాట్లాడుతున్నారనీ కేశాలు తెలిపారు. సమస్యను గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్ల దానికి వెళ్తే ఆయన అందుబాటులో ఉంటంలేదనీ కేశాలు తెలిపారు. కొళ్ళాయి కనెక్షన్ కోసం డిపాజిట్ చెల్లించి 3సంవత్సరాలైనా కనెక్షన్ ఇవ్వడంలేదనీ కావున మానవతా దృక్పథంతో ఆలోచించి సంబందిత జిల్లా అధికారులు సమస్యను పరిష్కరించాలనీ కేశాలు కోరారు.

## 6వతరగతి ప్రవేశపరీక్షకు 7మంది విద్యార్థులు గైర్హాజరు

**పగిడ్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** పగిడ్యాల ఏపి మోడల్‌స్కూల్‌లో ఆదివారం నిర్వహించిన 6వతరగతి ప్రవేశపరీక్షకు 7మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు. పరీక్ష అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రవేశపరీక్షకు 87 మంది విద్యార్థులు దరఖాస్తులు చేసుకోగా 7మంది గైర్హాజరు కావడంతో 80మంది విద్యార్థులు ప్రవేశపరీక్షరాశారన్నారు. 6వ తరగతిలో 100 సీట్లు ఉన్నాయనీ అయితే అందులో 80 మంది విద్యార్థులు ప్రవేశపరీక్షరాశారనీ, 20సీట్లు ఉన్నాయనీ విద్యారులు పాఠశాలను సంప్రదిస్తే వారికి కేటాయించడం జరుగుతుందనీ ప్రిన్సిపాల్ మల్లికార్జునరెడ్డి తెలిపారు.

## నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు



**నందికొట్కూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** పట్టణంలోని 13వ వార్డులో హాజీనగర్, మారుతినగర్ కాలనీలో గత నెల రోజులుగా నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అయిన ఎవరు పట్టించుకోవడం లేదని నిరసిస్తూ మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. ఆదివారం 13వ వార్డులో మహిళలు ఖాళీ బిందెలు ప్రదర్శిస్తూ రోడ్డుపై ధర్నా చేశారు. 20 రోజుల కొక సారి వదులుతు సమయపాలన పాటించకుండా నామమాత్రంగా నీటిని వదులు తున్నారని దీంతో నీటి కోసం పనులు వదులుకొని ఎదురు చూడాల్సి వస్తుందని, అసలే అధిక కంగా లేబర్ ఉన్న కాలనీ కావడంతో పనులకు వెళ్లాంటే నీళ్లు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి ఉందని స్తానికులు వాపోయారు. ఇప్పటికైన అధికారులు స్పంధించి వెంటనే నీటి సరఫరా చేయాలని వారు కోరారు.

## మిద్దెపై అదమరిస్తే అనంత లోకానికే..



**నంద్యాల హాస్పటల్, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** పట్టణంలోని వైఎస్ఆర్ నగర్‌లో ఓ భవనంపై వేలాడుతున్న విధ్యుత్ ఏ మాత్రం అదమరిస్తే అనంతలోకాలకు వెళ్లాల్సిందే. భవనంపై పొంచి ఉన్న ప్రమాదం గురించి స్తానికులు విధ్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని, ఏదైన ప్రమాదం జరిగిన తరువాతనే స్పంధిస్తారా అని కాలనీ వాసులు, భవన యజమానులు మండిపడుతున్నారు. కావున ఇప్పటికైన విధ్యుత్ అధికారులు వెంటనే స్పంధించి ఎలాంటి ప్రమాదాలు సంభవించక ముందే సమస్యను పరిష్కారించాలని వారు కోరారు.

## ఎవరెస్టు బేస్ క్యాంపునకు ఎంపికైన వెలుగోడు విద్యార్థిని



**వెలుగోడు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక అవసరాలు గల మోడల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల వెలుగోడుకు చెందిన విద్యార్థిని బండి స్వాతి జిల్లా స్థాయిలో గండికోటలో, జమ్ముకాశ్మీర్ లోని లాడ్డాహ్ లో శిక్షణలో ఎంపికై శిక్షణ పొంది ఎవరెస్టు బేస్ క్యాంపునకు ఎంపిక అయింది. ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు రాష్ట్ర సర్వశిక్ష అభియాన్ అధికారుల పర్యవేక్షణలో సాహస యాత్రలో 20 మంది విద్యార్థులు పాల్గొంటున్నారని అందులో తమ కళాశాల విద్యార్థిని బండి స్వాతి ఎంపిక కావడం తమకు ఎంతో గర్వకారణమని ప్రిన్సిపాల్ యమ్.నళిని తెలిపారు. రాష్ట్రస్థాయి నుంచి పాల్గొంటున్న 20 మందిలో ఎక్కువగా మన జిల్లా విద్యార్థులు ఎంపిక కావడంతో నంద్యాల జిల్లా సమకశిక్ష ఏపీసీ మరియు ఐఈ కో-ఆర్డినేటర్ జగన్మోహన్‌రెడ్డి యొక్క ప్రోత్సాహం మరియు ఐఈఆర్డీల కృషి ఉందని ఆమె తెలిపారు.బండి స్వాతిని అధ్యాపక బృందం అభినంధనలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపిక



**నంద్యాల హాస్పటల్,ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** ఈ నెల 16 నుండి 18వ తేదీ వరకు చిత్తూరులో జరిగే రాష్ట్రస్తాయి హాకీ చాంఫియన్షిప్ పోటీలో ఇంటర్ డిస్టిక్ హాకీ అండర్ 21 జూనియర్స్ బాలికల జట్టు ఎంపిక నిర్వహించారు. ఎంపిక కాబడిన జట్టు రాష్ట్రస్తాయిలో పాల్గొంటారని హాకీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు చాణిక్యరాజు, నంద్యాల జిల్లా కార్యదర్శి దివాకర్ తెలిపారు. అనంతరం పోటీలో పాల్గొనే వెటర్న్‌హాకీ క్రీడాకారుడు సిరివెళ్ళ విల్సన్ జెర్సీలు స్పానర్స్ చేశారు. క్రీడలు శారీరక ధృడత్వం మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెటర్న్ హాకీ క్రీడాకారులు కారు.రవికుమార్, మిద్దె చార్లెస్, తదితరులు పాల్గొన్నారు.


## మొక్కజొన్న, జొన్న పంటలకు ప్రభుత్వ మద్దతు ధర అమలు చేయాలి



**నందికొట్కూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** రబీ సీజన్‌లో రైతులు, కౌలు రైతులు పండించిన మొక్కజొన్న మరియు జొన్న సటలకు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు దరలను వెంటనే అమలు చేసి తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు డిమాండ్ చేశాయి. ఆదివారం పట్టణంలోని వినోద్ మిశ్రా కార్యాలయంలో సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో పిక్కిలి వెంకటేశ్వర్లు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా వక్తలు మాట్లాడుతు మొక్కజొన్నకు రూ. 2400,మహేంద్ర జొన్నకు రూ.3,770 మద్దతు ధరల ప్రకారం మార్క్‌ఫెడ్ ద్వారా వెంటనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని వారు కోరారు. రైతు పండించిన పంటలకు న్యాయమైన ధరలు అందక పోతే రైతు మరింత సంక్షభంలో పడిపోయే ప్రమాదం ఉందని, రైతు సంతోషంగా ఉంటేనే దేశం బాగుంటుందని, ప్రభుత్వం వెంటనే మద్దతు ధరతో కొనుగోలు కేంద్రాలు ప్రారంబించాలని సామాజిక కార్యకర్త గుజ్జు గౌరీశ్వర నాయుడు కోరారు. ప్రభుత్వం స్పందించక పోతే ఉద్యమాలు తప్పవని వామపక్ష పార్టీల నాయకులు హెచ్చరించారు. సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ నాయకులు వై.నరసింహులు, మజీద్‌మియ్య, గూడు సాహెబ్, శీలన్న పాల్గొన్నారు.

## అక్రమ మద్యం రవాణాలో పట్టుబడిన వాహనాలు వేలం..

**: ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ భార్గవరెడ్డి..**




**కోసిగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** కోసిగి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సర్కిల్ పరిధిలో వివిధ అక్రమ మద్యం కేసులో పట్టుబడిన వాహనాలను వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ కోసిగి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ భార్గవరెడ్డి తెలిపారు.. జిల్లా అబ్కారి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదిన బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. కోసిగిలోని ఎక్సైజ్ స్టేషన్ వద్ద ఉదయం 9.30గంటలకు ఈ వేలం పాటను నిర్వహిస్తున్నట్లు ఈ వేలం పాటలో పాల్గొనే వారు ముందస్తుగా రూ.3 వేలను చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకుని టోకన్ పొందాలన్నారు.. ఈ టోకన్‌లు ఉన్న వారు మాత్రం వాహన వేలంలో పాల్గొనేందుకు అనుమతి ఉంటుందన్నారు.. ఇక బహిరంగ వేలంలో వాహనాలను కైవసం చేసుకున్న వేలంపాట దారులు అదే రోజు వేలం పాడిన మొత్తంకు 18 శాతం జీఎస్టి కలిపి డబ్బులు చెల్లించి కైవసం చేసుకున్న వాహనాన్ని తీసుకొని వెళ్లగలరని తెలిపారు.. ఇక వేలంపాటలో వాహనాలను దక్కించుకోలేని వారికి ముందుగా చెల్లించిన ముందస్తు డబ్బును అదే రోజు సాయంత్రం తిరిగి వాపాసు ఇస్తామని సూచించారు.. ముఖ్యంగా బహిరంగ వేలం పాటలో పాల్గొనే వారు తప్పనిసరిగా తమ ఆధార్‌కార్డును వెంట తెచ్చుకోగలరని తెలిపారు..

## బేడ బుడగ జంగం వారికి రిజర్వేషన్లు అమలు చేయాలి



**నందికొట్కూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ళుగా బేగ బుడగ జంగం తమకు కుల సర్టిఫికెట్లు జారీ చేసి రిజర్వేషన్లు అమలు చేయాలని పోరాటం చేస్తున్నదని, ప్రభుత్వ హామీ ఇచ్చిన అమలు చేయడంలేదని వెంటనే అమలు చేయాలని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తూర్పాటి మనోహార్ డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు బేడ బుడగ జంగం రిజర్వేషన్ అమలుపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు మే 17న నంద్యాలలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. బేడ బుడగ జంగం రిజర్వేషన్లపై ప్రభుత్వాలు హామీ ఇస్తూ పార్లమెంట్‌లో మరియు అసెంబ్లీలో చర్చలు జరుగుతునే ఉన్నాయి కానీ అమలు కావడంలేదన్నారు. ఉద్యమాలతో ఎమ్మార్పీఎస్ విజయాలు సాధించిందని అందులో భాగంగా బేడ బుడడ జంగం కులములుకూడా ఎస్సీ రిజర్వేషన్ హోక్కుల అందే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా న్యాయం పొందేందుకు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బేడ బుడగ జంగం ఎస్సీ పునరుద్దరణకై మే 17న జరిగే సభకు భారీగా తరలిరావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ రాష్ట్ర అధ్యక్షులు సిరివాటి శంకర్, సిరిగిర వెంకటేశ్వర్లు, దూపం శేఖర్, సిరివాటి అలేఖ్యం పాల్గొన్నారు

## ఘనంగా పీర్ల మసీద్ ప్రారంబోత్సవం



**ఆస్పరి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో నూతనంగా నిర్మించిన పీర్ల మసీద్ ను ఆదివారం నిర్వాహాకులు ఉసేన్ సాహెబ్, రుస్తుం ఆధ్వర్యంలో ప్రార్థనలు చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఉసేనమ్మ అవ్వ, బీబీ ఫాతిమా, ఆర్.ఎ.పీర్ల మసీద్‌ను ప్రారంభించామన్నారు. తెల్లవారు జామున 5.15 నుండి 6.15 వరకు గంగపూజ, గోపూజ, పీర్ల ప్రవేశం చేశారు. ఉదయం 9.15 నుండి 10.05 వరకు పెట్టె రూము నుండి మేళ తాళాలుచ, భాజభజంత్రీలతో గ్రామ పురవీదుల గుండా అవ్వ పెట్టే ఊరేగింపు నిర్వహించి మసీద్‌కు చేర్చారు. మధ్యాహ్నం 3.05 నుండి 4.05 వరకు జెండా పీర్ల మసీదు నుండి మాబు సుబాని దస్తగిరయ్య తాత దర్గా వరకు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. దర్గా ప్రారంభోత్సవం సంధర్భంగా ఆడ పిల్లలకు ఒడి బియ్యం పోశారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన ఏర్పాటు చేశారు. నిర్వాహాకులు మహాబూబ్‌బాషా, గ్రమ ప్రజలు సీతారామిరెడ్డి, గోపాల్‌రెడ్డి, రంగన్న, కృష్ణమూర్తి, రంగముని, భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 108 ఉద్యోగు సంఘం విజయోత్సవ సభ

**పత్తికొండ,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** పట్టణంలో 108 ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో విజయోత్సవం మరియు సన్మాన సభను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పత్తికొండ డివిజన్ ఇంచార్జ్ ఆలీ సారధ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ మండలాల నుండి భారీ సంఖ్యలో ఈఎంటీలు మరియు పైలెట్లుహాజరయ్యారు. ముఖ్య అతిథులుగా వచ్చిన జిల్లా అధ్యక్షుడుమరియు రాయలసీమ జోనల్ ఇంచార్జ్ రాజేష్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ మెంబర్ వీరన్న, జిల్లా ట్రెజరర్ పార్థు, జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌లను ఉద్యోగ సంఘ సభ్యులు ఘనంగాసన్మానించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు 108 ఉద్యోగుల సమస్యల పరిష్కారం మరిఒయు వారి సంక్షేమం కోసం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఉద్యోగుల ఐక్యత వలన ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని, భవిషత్తులోనూ ఇదే స్పూర్థిని కొనసాగించాలని పిలుపు నిచ్చారు. తమ సమస్యల పట్ల సానుకూలంగా స్పంధిస్తూ అండగా నిలుస్తున్న నాయకత్వానికి ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు.

## పాండురంగ స్వామి బ్రహ్మోత్సలకు మంత్రికి అహ్వానము



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణ ప్రజల అరార్థ్యదైవమైన శ్రీ పాండురంగ స్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 26నుండి ప్రారంభము అవుతున్న సందర్బముగా అహ్వానపత్రికిను కమిటి సభ్యులు అదివారము రాష్ట్ర రోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్ధనరెడ్డికి అందించారు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికిసహకరించాలని మంత్రిని కోరారు. ఈకార్యక్రమంలో కమిటి అద్యక్షులు చిన్నవెంకటసుబ్బారెడ్డి (గుండయ్య) కరిమద్దె నాగేంద్రబాబు, మురళీ, రాజశేఖరు, రాంమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాగులపాడులో సుంకులమ్మ ప్రతిష్ట



**క్రిష్ణగిరి, ఏప్రిల్12 ప్రభాతవార్త :** మండల పరిదిలోని రాగులపాడు గ్రామంలో సుంకులమ్మ ప్రతిష్ట వేడుకలు ఆదివారంరోజు అత్యంత వైభవంగా జరిగాయి. వేదపండితులు మంత్రోచ్ఛరణాల మధ్యన భక్తుల జయ జయద్వానాలు పలుకుచుండగా మంగవాయిద్యాలతో అమ్మ వారిని ప్రతిష్టించారు. అనంతరం గ్రామ బొడ్రాయి మరియు నంది విగ్రహాంను ప్రతిషంచారు. అమ్మవారి ప్రతిష్ట వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది.అంగళ్లతో గ్రామంలో సందడి నెలకొన్నది. ఈ ప్రతిష్ట వేడుకల్లో గ్రామపెద్దలు రమణారెడ్డి, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, కుటుంబసభ్యులు వచ్చిన భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంను నిర్వహించారు.

## ఉగాది సన్మాన గ్రమిత రమణమూర్తికి ఘనంగా సన్మానము



**నంద్యాల,ఏప్రిల్ 12, ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్ర ప్రసభుత్వం తరుపున నంద్యాలకు చెందిన సాహిత్యవేత్త వైష్ణవ వెంకటరమణ మూర్తిని ముఖ్యమంత్రి ఉపాగాది సందర్బముగా సన్మానించగా అయనను నంద్యాలలయన్స్ క్లబ్ తరుపున అదివారము సన్మానించారు. ఈ సన్మానము యలన్స్ క్లబ్ అద్యక్షుడు సోమేసుల నాగరాజు అద్యఓతన మాతృభాష పరిరక్షణ సమితి కార్యదర్శిశ్రీనివాసరెడ్డి నిర్వహణలో జరిగింది. ప్రముఖ న్యాయవాది వెదుర్ల రామచంద్రరావు, కళావ్యవస్థాపక ప్రదానకార్యదరిన: గుర్రాల రవికృషకణలు పాల్గొని జ్ఞాపికను అందించారు.

## వడదెబ్బ తగలకుండా గర్భిణులు జాగ్రత్తలు పాటించాలి



**మద్దికెర, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** వడదెబ్బ తగలకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారిణి శ్రీలక్ష్మి ఆదివారం అన్నారు. మద్దికెర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిణి శ్రీలక్ష్మి మాట్లాడుతూ గర్భిణులు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ ప్రయాణాలకు దూరంగా ఉండి వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సీజనల్ వ్యాధులు కూడా దరిచేరే ప్రమాదం ఉందని, జ్వరం, జలుబు, అతిసారం, నీళ్ల విరేచనాలు వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఈ సీజన్‌లో వచ్చే ఆటలమ్మ, కామెర్లు, గవద బిళ్లలు, టైఫాయిడ్, పొంగు కూడా వ్యాపించే అవకాశం ఉందన్నారు. ఎండలు ఎక్కువగా ఉండడంతో ప్రజలు కూడా బయటికి వెళ్లే ముదు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అక్బర్‌బాషా, సీహెచ్ఓ నిరంజన్‌బాబు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## విజ్ఞాన మందిర విద్యాలయంలో నూతనంగా ప్లేస్కూల్



**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కర్నూలు బి క్యాంపు నందు విజ్ఞాన మందిరం విద్యాలయంలో నందు కొత్తగా ప్లే స్కూల్ ప్రారంభించబోతున్నామని విజ్ఞాన మందిర కార్యవర్గం ప్రకటించింది. ఆదివారం జరిగిన సమావేశంలో ప్లే స్కూల్‌కు సంబంధించిన మల్టీకలర్ కరపత్రాన్ని అవిష్కరించారు. అనంతరం కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ గత ఐదు దశాబ్దాలుగా స్వామీ చిన్మయానంద మార్గదర్శనంలో సేవాభావంతో విద్యారంగంలో సేవలందిస్తున్న సంస్థ ఈ విజ్ఞాన మందిరమని కార్పొరేట్‌స్థాయి పోటీల్లో అనేక ఒడిదుడుకుల మధ్య పోటీప్రపచంలో నిలబడి విజ్ఞానమందిరం విద్యాలయంలో ఈరోజు కొత్తగా ప్లే స్కూల్ ద్వారా చిన్నపిల్లల్లో ప్రాథమిక దశలో బీజం వేస్తు సంస్కారాలను అందించి వారికి సేవలు చేయాలని భావించి ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో సభాధ్యక్షులుగా శ్రీమాళిగి వ్యాసరాజ్ మాట్లాడుతూ ఈప్రదేశం ఒక చారిత్రిక ప్రదేశమని దీనిని కాపాడుతూ సేవాభావంతో ఇంకా మెరుగుపరచాల్సి ఉందన్నారు. ఈసమావేశంలో నరసింహామూర్తి, గోవిందమ్మ, ఉపేంద్ర నాయక్, జువేద్, ఉదయ్, ఉపాధ్యా బృందం పాల్గొంది.

## మరమ్మత్తుల పేరుతో రోడ్లకు తూట్లు..



**మద్దికెర, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** మద్దికెర మండలంలోని కురువ వీధిలో మరమ్మతుల పేరుతో రోడ్డుకు తూట్లు పెట్టారు. మరమ్మతులు అయిపోయి వారాలు గడిచినప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇది ప్రధాన రహదారి అవడంతో పలువురు ప్రయాణికులు ప్రమాదానికి గురయ్యారు. నిద్రమత్తు వీడి ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని ప్రమాదాలు జరగకుండా గుంతను పూడ్చి పెట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్



**దేవనకొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** మండలంలోని జిల్లెడబుడకల, కప్పట్రాళ్ల, బండగట్టు గ్రామాల్లో ఆదివారం జరిగిన వివిధ వివాహ వేడుకల్లో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. కలకాలం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని దీవించారు. వివాహ వేడుకల్లో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని ఆమె తెలిపారు.

## తిమ్మగురుడు స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రభాకర నాయుడు



**గూడూరు,ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో వెలసిన శ్రీ తిమ్మగురుడుస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా ప్రభాకర్‌నాయుడు ఎన్నికయ్యారు. అదే విధంగా ఆలయ కమిటి సభ్యులుగా జంగం విజయలక్ష్మి, చింతకాయల గిరినాథరెడ్డి, శ్రీనివాసులు, కొండలమ్మ, రామేశ్వరమ్మ, సావిత్రిలను ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక కార్యక్రమాన్ని దేవదాయ శాఖకు సంబంధించిన సిబ్బంది మురళీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆలయ చైర్మన్ ప్రభాకర్‌నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న జాతర వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. జాతర సందర్భంగా నిర్వహించే గ్రామీణ కార్యక్రమాలు విజయవంతం కావడానికి ఆలయ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు రామాంజినేయులు, వెంకటేశ్వర్లు, బుడం గిలి షాషావలి, కర్ణబాబు, మద్దిలేటి, గిడ్డయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 14 నుంచి గూడూరులో గ్రామీణ క్రీడలు

**గూడూరు,ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలో శ్రీ తిమ్మగురుడు స్వామి జాతర సంద్భంగా స్థానిక చైతన్య యూత్ ఆధ్వర్యంలో 14 నుంచి గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నారు. ముందుగా 14న స్పీడ్ సైకిల్ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు కొత్త సైకిల్‌ను అందజేయనున్నారు. అదే రోజున పరుగు పందెం పోటీలుంటాయని చైతన్య యూత్ అధ్యక్షులు ఎల్.వెంకటేశ్వర్లు తెలిపారు. అలాగే 15వ తేదిన ఉదయం బ్యాలెన్స్ మోటార్ సైకిల్ పోటీలు,సాయంత్రం సాంస్కృతిక పోటీలుంటాయన్నారు. ఈ పోటీలల్లో గెలుపొందిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమాలను స స్థానిక తాహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో ఉంటాయన్నారు. గత 35 ఏళ్ల పాటు గూడూరు పట్టణంలో రాజకీయాలు అతీతంగా గ్రామీణ క్రీడలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా జాతర సందర్భంగా నిర్వహించే కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అందరికీ సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మలుపులు.. శుభ్రతకు పిలుపులు..

**: గుంపుగా పెరిగిన పొదలు, ముళ్లకంపలు తొలగింపు.**

**: రహదారి భద్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎస్ఐ రమేష్‌రెడ్డి..**



**కోసిగి, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** కోసిగికి రావాలంటే రోడ్లని మలుపులతో ఉన్నాయి..దీనికి తోడు మలుపుల వద్ద పెరిగిన పొదలు, ముళ్లకంపలతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోయే సరికి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.. ఈ నేపథ్యంలో ఎస్ఐ రమేష్‌రెడ్డి ఈ రహదారులపై ప్రత్యేక దృష్టి సారించారు.. దీంతో ఎక్కడైతే రహదారిలో మలుపులు ఉన్నాయో గుర్తించి అక్కడ గుంపులుగా పెరిగిన పొదలు, ముళ్ల కంపలను తొలగించే పని చేపట్టారు.. దీంతో మలుపులు..శుభ్రతకు పిలుపులుగా మారాయని చెప్పవచ్చు..కాగా రహదారి భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా జేసిబి యంత్ర సహాయంతో చిన్నచిన్న పొదలు, ముళ్లకంపలను, అడ్డంకిగా ఉన్న మొక్కలను తొలగించే చర్యలు చేపట్టడం జరిగింది.. ఈ చర్యల వల్ల రహదారులపై వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించి ప్రమాదాల నివారణకు దోహదపడుతాయని తెలిపారు.. ఈ మలుపులు వద్ద మాత్రమే కాదు రహదారులకు ఎక్కడైన అడ్డంకిగా మారిన ఏదైనా సరే దానిని తొలగిస్తామన్నారు.. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందనని, అవసరమైన ప్రదేశాలలో మరింత శుభ్ర పరిచే పనులు చేపట్టి ప్రజల భద్రతను కాపాడుటకు చర్యలు తీసుకుంటామనా న్నరు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి

**- అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తాం**

**- దేవనకొండ సీఐ వేణుగోపాల్**



**దేవనకొండ, ఏప్రిల్ 12, ప్రభాతవార్త;** దేవనకొండ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు పద్ధతి మార్చుకుని సత్ప్రవర్తనతో మెలగాలని, అల్లర్లు, గొడవలు సృష్టిస్తే కేసులు నమోదు చేసి జైలుకు తరలిస్తామని దేవనకొండ సీఐ వేణుగోపాల్ హెచ్చరించారు. ఆదివారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో మండలంలోని రౌడీషీటర్లను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రౌడీ షీటర్ల నడవడికలను ఎప్పటికప్పుడు పోలీసులు గమనిస్తూ ఉంటారన్నారు. పద్ధతి మార్చుకుని బతకాలని సూచించారు. ప్రజలను భయబ్రాంతులకు గురి చేసినా, అల్లర్లు, గొడవలు సృష్టించేందుకు ప్రయత్నించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రశాంతంగా ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్షలు

**కర్నూలు విద్య, ఏప్రిల్ 12, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాలోని 16 ఆదర్శ పాఠశాలల్లో 2026-27 విద్యాసంవత్సరానికి సంబందించి ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఈపరీక్షలకు మొత్తం 2614 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 2327 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. సలీం బాష (అబ్జర్వర్) జులకల్, కోడుమూరు, సి బెళగల్ ఆదర్శపాఠశాలలను సందర్శించి పరీక్షల నిర్వహణను పరిశీలించారు. జిల్లా విద్యాశాఖాధికారి పెద్దపాడు ఆదర్శపాఠశాలను సందర్శించి పరీక్షల నిర్వహణను పర్యవేక్షించారు.

# స్థానిక సంస్థలకు పచ్చజెండా ఊపిన.. కూటమి ప్రభుత్వం

- అందరి మాట .. అదే మాట!
- మొదలైన కదలికలు

**త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలను నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం పచ్చజెండా ఊపడంతో అన్ని రాజకీయ పార్టీల్లో కదలికలు మొదలయ్యాయి. దీంతో ఈ ఎన్నికలపైనే అంతటా .. పంచాయతీ ఎన్నికలపైనే అందరీ నోటా వినిపిస్తున్నాయి. ఈ నెల 2 తేది నుంచే పంచాయతీ పాలక వర్గాల పాలనా సమయం ముగిసిన విషయం తెలిసిందే. దీంతో స్థానిక సంస్థలకు పరిపాలన బాధ్యతలను అధికారులతో ఇప్పటికే ప్రత్యేక పాలనను కూటమి ప్రభుత్వం కొనసాగిస్తోంది.**

**కోడుమూరు, ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** గత రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో సాధించిన ప్రగతితో పాటు సంక్షేమ పథకాలను వివరిస్తూ అన్ని నియోజకవర్గాలల్లో ప్రాతినిథ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధలు ఇప్పటి నుంచే ప్రజలల్లోకి తీసుకువెళ్లి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కూటమి ప్రభుత్వం కైవసం చేసుకోవాలనే లక్ష్య సాధనతో ఎన్నికలకు వెళ్లాలని కూడా ఇప్పటికే కూటమి ప్రభుత్వ అధినేతలు పార్టీ శ్రేణులకు దిశా నిర్ధేశించిన విషయం తెలిసిందే. ఇది ఇలా ఉండగా గత అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ పాలనను గద్దెదింపేందుకు కూటమి పార్టీల్లోని తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలకు చెందిన నేతలు, నాయకులు, కార్యకర్తల సైతం చేసిన ప్రయత్నాలతో సాధించిన ఫలితం ఆశించిన స్థాయి కంటే భారీ స్థాయిలో కూటమి పార్టీలకు ప్రభుత్వ ఏర్పాటుకు స్థానాలను కైవసం చేసుకొని అధికార పీఠం దక్కించుకున్న విషయం విదితమే. అదే ఊపు.. అదే జోష్‌తో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల పోరులో కూడా అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవాలనే లక్ష్య సాధనతో కూటమి ప్రభుత్వం శ్రేణులను ఆదేశిస్తోంది. ఇది ఇలా ఉంటే గత రెండేళ్ల కూటమి పాలనల్లో వైఫల్యాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్లేందుకు ప్రధాన అస్త్రంగా చేసుకొని ఎన్నికల వ్యూహంలో రాణించేందుకు వైసీపీ పార్టీ కసరత్తు చేసుకొనే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే స్థానిక సంస్థల ఎన్నికల సమయం దగ్గర పడుతున్నడంతో ఇటు తెలుగు దేశం,అటు వైసీపీ పార్టీల కదలికలు మొదలయ్యాయి. ఇదే తరహాల్లోనే తాము కూడా స్థానిక ఎన్నికల్లో వామ పక్షపార్టీలతో పాటు స్వతంత్రులు కూడా తమ ఉనికి చాటుకునే ప్రయత్నాలు సాగించేందుకు సర్వం సిద్ధం చేసుకుంటున్నాయి. ఏది ఎమైన త్వరల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలల్లో మేజార్టీ స్థానాలను సాధించుకునే దిశగా కూటమి పార్టీలు అడుగు వేసే దిశగా పోరు బాట సాగించేందుకు నిమగ్నమైంది. దీంతో అన్నీ రాజకీయపార్టీల కీలక నేతంతా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎప్పుడు ఏ క్షణానైనా స్థానిక పోరుకు గంటా మోగిస్తే ఎన్నికల బరిలో వెళ్లేందుకు సర్వం అవుతున్నారు.

# మే 16న వివాహం చేసుకోదలచిన వారికి నగదు పారితోషకం

**: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్**

**కర్నూలు సీటీ ఏప్రిల్ 12, ప్రభాతవార్త :** తన జన్మదినాన్ని పురస్కరించుకొని మే 16వ తేదీన వివాహం చేసుకునే జంటలకు 80,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ తెలిపారు. వివాహ పారితోషకం అందుకునే వారి కొరకు అప్లికేషన్లను అందుబాటులో ఉంచిన కార్యాలయాన్ని మోర్య ఇన్ నందు ఆయన ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ తన జన్మదిన సందర్భంగా గత 30 సంవత్సరాలుగా సామూహిక వివాహాలు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. వివాహం చేసుకునే వధూవరులలో ఒకరు కర్నూల్ నియోజకవర్గ పరిధిలోకానీ లేక పంచలింగాల, ఈ తాండ్రపాడు, గొందిపర్ల, పూలతోట, దేవమాడ, దొడ్డిపాడు గ్రామాలకు చెందిన వారై ఉండాలన్నారు. అన్ని కులాల వారు మరియు




ముస్లిం, క్రైస్తవులు కూడా వివాహాలు చేసుకుని వారితోషకం పొందడానికి అర్హులేనని ఆయన తెలిపారు. పారితోషకానికి దరఖాస్తు చేసుకునేవారు తమకు ఎటువంటి దురఅలవాట్లు లేవని, భవిష్యత్తులో చెడు అలవాట్లకు బానిసలు కామని డిక్లరేషన్ ఇవ్వవలసి ఉంటుందని టీజీ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వరుడికి 21 సంవత్సరాలు,వధువుకు 18 సంవత్సరాల నిండి ఉండాలని ఆయన తెలిపారు. వధూవరులకు నగదు పారితోషికంతో పాటు, తాళిబొట్టు, కాలిమెట్టలు, పట్టు వస్త్రాలు అందజేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాయుగండ్ల సుబ్బారావు, కె రామస్వామి, దాశెట్టి శ్రీనివాసులు, విటల్ శెట్టి, జవహర్ బాబు, శ్రీకాంత్, సురేంద్ర, హర్షవర్ధన్ రెడ్డి, ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## లోక కళ్యాణం కోసం పల్లకి ఉత్సవం.



**శ్రీశైలం ప్రాజెక్ట్ ఏప్రిల్ 12,ప్రభాతవార్త :** లోక కళ్యాణం కోసం దేవస్థానం రాత్రి శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకి ఉత్సవం నిర్వహించడం జరిగింది. ఈ పల్లకి ఉత్సవం ప్రతి ఆదివారం పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా (సర్కారీ సేవగా) జరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపములు లో క కళ్యాణా న్ని కాంక్షిస్తూ అర్చక స్వాములు సేవా సంకల్పాన్ని పాటించారు తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించబడింది అనంతరం శ్రీ స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో వ్యయం చేయవు చేయించి శాస్త్రోక్తంగా షోడా శోపచార పూజలు జరిపించబడ్డాయి.

## జాయింట్ సెక్రెటరీగా మరింత బాధ్యత పెరిగింది

**: ఎం వి ఐ క్రాంతి కుమార్**



**డోన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ అసోసియేషన్ ఆఫ్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జాయింట్ సెక్రెటరీగా తాను ఎంపికైనందుకు మరింత బాధ్యత పెరిగిందని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్ అన్నారు ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ల సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తానని అసోసియేషన్ కి అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని క్రాంతి కుమార్ తెలిపారు డోన్ కి చెందిన ఎం వి ఐ క్రాంతి కుమార్ జాయింట్ సెక్రెటరీగా ఎన్నికైనందుకు సహచర సిబ్బంది క్రాంతి కుమార్ ను అభినందించారు

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి..



**చాగలమర్రి ఏప్రిల్ 12: ప్రభాతవార్త:** మండల పరిధిలోని మల్లివేదముల గ్రామానికి చెందిన యువకుడు విజయ్ 24) విద్యుత్ షాక్ తో ఆదివారం మృతి చెందాడు. మల్లె వేముల గ్రామానికి చెందిన విజయ్ యంత్రం నడుపుటకు కొలుముల పేటకు వెళ్లడం జరిగింది. వివరాల మేరకు మండలంలోని కొలుముల పేటలో చిరుధాన్యమైన సో ర్ధ పంట కోయుటకు ఉపయోగించే యంత్రానికి డ్రైవర్ గా పని చేస్తూ విద్యుత్ షాక్ తో క్రింద పడిపోగా 108 వాహనం ద్వారా ఆసుపత్రికి చేర్పించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతి చెందిన యువకుడికి వివాహం కాలేదు. ఇప్పుడే వస్తానని చెప్పి వెళ్లిన కుమారుడు శవమై ఇంటికి రావడంతో తల్లిదండ్రులు , బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతి చెందిన యువకుని కుటుంబానికి ప్రభుత్వం ఆదుకోవాలని దళిత సంఘాల నేతలు కోరారు.

## షికారి పేటలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్



**నందికొట్కూరు,ఏప్రిల్ 12,ప్రభాతవార్త:** ఆత్మకూరు సబ్ డివిజన్ లో రెండు పోలీసు స్టేషన్ల పరిధిలో ఆదివారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించారు. సరైన దృవ పత్రాలు లేని 10 మోటారు సైకిళ్ళకు జరిమాన వేశారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆదేశాల మేరకు ఆత్మకూరు డియస్పీ రామాంజినాయక్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పరిధిలో వజ్రపహారి కార్యక్రమంలో భాగంగా నందికొట్కూరు షికారిపేటలో కార్డన్ సెర్చ్ అండ్ ఆపరేషన్ నిర్వహించారు. రికార్డులు లేని వా:హానాలకకు జరిమానాలు,రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇళ్ళను క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ సి.ఐ.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, బాల్య వివాహాలు, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రతచ సీసీ టీవి కెమరాల ఏర్పాటు శక్తియాప్ వలన ప్రయోజనాలు, టోల్ ఫ్రీ నంబరులపై ప్రజలకు సి.ఐ.అవగాహాన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంభంధించి అనుమానితుల గురించి ప్రజలు డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని సి.ఐ.సూచించారు.

## మద్యం మత్తులో పోలీసుపై దాడి

**నంద్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోగత రాత్రి మూడవ పట్టణ పోలీసులు క్రికెట్ బెట్టింగ్ రాయుళ్ల కోపసవ గాలిస్తు ఒక లార్జిపై రైడింగ్ చేశాము సిఐ చెప్పారు. అయితే మద్య మత్తు ఒక వ్యక్తి మా వాహనముపై పడిభీవత్సము సృష్టించడమే కాకుండాఏకంగా ఒక కానిస్టేబుల్‌పై దాడి చేసినట్లు చెప్పారు.ఈ ఘనటలో మరో వ్యక్తి కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ అనంతరము అతనిపై కేసు నమోదు సిఅర్ నెంబరు 28=2026కింద కేసు నమోదు చేశాం అయితే అ వ్యక్తి అసుపత్రిలో చేరి పోలీసులపై తప్పుడు అరోపనలు చేస్తునప్నట్లు గుర్తించబడింది.అయితే ఈకేసులో పోలీసులు ఎటువంటి బలప్రయోగము చేయలేదని సిఐ చెబుతున్నారు.

# నంద్యాలలో ప్రత్యేక డ్రైవ్.. ఫలితం

**: ప్రతి 15 రోజులకుభూ సమస్యలకు క్లియర్‌గ్రీన్ సిగ్నల్**

**నంద్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్తప్రతినిధి :** జిల్లాలో సంవత్సరాల ఉగా పెండింగులో ఉన్న చుక్కల భూములు22ఏ 1 నిషేదిత జాబితా భూములకుసంబందించిన సమస్యలను పరిస్కారిస్తూ 111మంది రైతులకు డినోటిఫికేషన్ క్లియరెన్సు పత్రాలను అందజేసినట్లు జిల్లా కలెక్టరు రాజకుమారి తెలిపారు. కలెక్టరేట్ పిజిఆర్‌యసన హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో రైతులకు ఈపత్రాలను పంపినీ చేశారు జేసి కార్తక్, డిఆర్ఓ రాంనాయక్ అర్డిఓ మండల తహశీలదారులు రైతులు పాల్గొన్నారు. ఈసందర్బమగూ కలెక్టరు మాట్లాడుతూ చుక్కల భూముల 22ఏ1 భూములు నిషేదిత జాబితాలో ఉండి దీర్గకాలికంగా పెండింగులో ఉన్న భూసమస్యలను పరిస్కిరించి 111మంది రైతుకలు డినోటిపికేషన్ పత్రాలు అందజేస్తున్నమన్నారు. జిల్లాఓ ప్రతి సోమవారము నిర్వహించే గ్రీవెన్సు కార్యక్రమానికి సుమారు 400 మంది ప్రజలు హాజరువుతండగా అందులో 90వాతము సమస్యలు భూములకు సంబందించినేవని తెలిపారు. ముఖ్యంగా అన్‌లైన్ రికార్డుల్లో పేర్లునమందు కాకపోవడము తప్పుగా ఇతరుల పర్ల నమోదు కావడము వటంఇ



సమస్యలు ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. తహశీలుదారులు రికార్డింగ్ అదికారులుగా మాత్రమే వ్యవహరిస్తారని భూమి యజమాన్యాని నిర్ణయించే అదికారము వారికి లేదన్నారు. నమోదైన డాక్యూమెంట్లు భూమిపై ఉన్న అనుభవము (ప్రొజేషన్) అదారముగా నిజమైన హక్కుదారుల పేర్లును రెవెన్యు రికార్డుల్లో నమోదు చేయడము వారి బాద్యతఅని వివరించారు. జిల్లాలో భూవివాదాలకు ప్రదాన కారణాలు కుటుంబ తగాదాలు ప్రభుత్వ భూములపై అక్రమ క్రయ విక్రయాలు అని కలెక్టరు చెప్పారు. అన్‌లైన్ భూములను అక్రమంగా కొనుగోలు చేయడము అమ్మడము వంటి చర్యలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహిరిస్తుందరని ఇప్పటికే బనగానపల్లె లో జరిగిన ఇలాంటి అక్రమ విక్రయాలను రద్దు చేసినట్లు తెలిపారు. వాగులు వంకలు చెరువులు వంటి ప్రకృతి వనరులు సామాజిక అస్థి అని వాటిని అక్రమించకుండా సంరక్షించడము ప్రతి ఒక్కరి బాద్యతఅని అన్నారు. భవిషత్తు తరాలకు మంచి వనరులు అందించాలంటే ఇవి రక్షించాల్సిన అవసరము ఉందన్నారు. రెవెన్యు నిర్ణియాలపై అసంతృప్తి ఉన్న వారు తహశీలుదారు స్థాయి తర్వాత అర్డివో కు అప్పీల్, చేసుకోచ్చుని అనంతరము జాయింట్ కలెక్టరు వద్ద రివిజన్ ఫిటిషన్ వేయవచ్చు చివరికి హైకోర్టును అశ్రయించే అవకాశముందనిఇ తెలిపారు.చుక్కల భూముల సమప్యకు చారిత్రక నేపద్యములో బ్రిటీస్ కాలంలో సర్వే సమయంలో పట్టాదారు వివరాలు లేని భూములకు చుక్కలు గర్తులు పెట్టడము వల్ల ఈ సమస్యలు ఉత్పన్న మయ్యాయని కలెక్టర్లు వివరించారు.ఈ భూములను క్రమబద్దీకరించేందుకు ప్రభుత్వం 2017లో డాటెడ్ ల్యాండ్స్ రెగ్యులరైజేషన్చట్టాన్నిఇ తీసుకువచ్చిందని తెలిపారు,ఈ చట్టంప్రకారము 2005కు ముందు నుంచి సాగులో ఉన్న లేదా అదీనములోఉన్న భూములను గుర్తించి అర్హులకు పట్టాదారు హక్కులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లా స్థాయిలో కలెక్టరు అద్యక్షనత ప్రత్యేక కమిటి ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తోందని వివరించారు.

# రౌడీషీటర్లకు.. కౌన్సిలింగ్




– బెట్టింగ్ యాప్‌లపై హెచ్చరికలు జారీ చేసిన టూ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి

**ఆదోని క్రైమ్ , ఏప్రిల్ 12 ప్రభాతవార్త;** ఆదోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని సీఐ రాజశేఖర్ రెడ్డి నిర్వహించారు. సమాజంలో శాంతి భద్రతలు కాపాడటంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ఇటీవల కాలంలో ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లు, క్రికెట్ బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి యాప్‌లలో లేదా ఇతర మార్గాల్లో బెట్టింగులు ఆడటం వల్ల వ్యక్తులు మాత్రమే కాకుండా వారి కుటుంబాలు కూడా తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నాయని ఆయన హెచ్చరించారు. రౌడీషీటర్లకు ప్రత్యేకంగా సూచిస్తూ, అక్రమ కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా మారాలని సూచించారు. బెట్టింగ్, జూదం వంటి అలవాట్లు జీవితాలను నాశనం చేస్తాయని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదేవిధంగా, యువత కూడా ఈ బెట్టింగ్ యాప్‌ల మాయలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, తమ భవిష్యత్తును దెబ్బతీసుకునే మార్గాలను ఎంచుకోకూడదని పిలుపునిచ్చారు. ఎవరైనా అక్రమ బెట్టింగ్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పోలీసులు చేపడుతున్న ఇలాంటి కౌన్సిలింగ్ కార్యక్రమాలు సమాజంలో మార్పు తీసుకురావడంలో కీలకంగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# కురువ కులంపై అనుచిత వ్యాఖ్యలు ఖండనీయమే - క్షమాపణ చెప్పాలి

**: కర్నూలు జిల్లా కురువ సంఘం..**

**కర్నూలు సీటీ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ చేసిన వ్యాఖ్యలపై కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి బీసీ ఉపకులాల్లోని కురువ కులాన్ని ఉద్దేశిస్తూ అనుచిత వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని సంఘం నేతలు బూదూరు లక్ష్మన్న, శివరామ్, శివ, వెంకటేష్, పేర్కొన్నారు. మీ గ్రామంలోని వ్యక్తిగత వివాదాన్ని మొత్తం కులానికి ఆపాదించడం అసంబద్ధమని, ఇది సామాజిక ఐక్యతకు భంగం కలిగించే చర్య అని వారు అన్నారు. గతంలో కూడా ప్రజా వేదికలపై ప్రోటోకాల్‌ను పాటించకుండా మాట్లాడిన ఘటనలను గుర్తుచేస్తూ, ప్రజాప్రతినిధులు తమ మాటల్లో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒక కులాన్ని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం వల్ల సమాజంలో అనవసర విభేదాలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు.



అలాగే, వ్యక్తిగత సమస్యలు లేదా విభేదాలు ఉంటే వాటిని న్యాయస్థానాల ద్వారా పరిష్కరించుకోవాలని, కానీ ఈ విధంగా కులాన్ని దూషించడం అసహనానికి గురిచేస్తుందని పేర్కొన్నారు. కురువ కులస్థులను అవమానించిన వ్యాఖ్యలపై సంబంధిత ఆలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర్లు వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం కాకుండా అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఎవరైనా కులాలపై అవమానకర వ్యాఖ్యలు చేస్తే కఠినంగా స్పందిస్తామని కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు స్పష్టం చేశారు.

# అమీనా అబ్బాస్ నగర్ రైతు బజార్లో సమస్యలు తీవ్రం - వినియోగదారులు ఇబ్బందులు

**కర్నూలు అర్బన్ ఏప్రిల్ 12 ప్రభాతవార్త** కర్నూలు నగరంలోని వెంకటరమణ కాలనీ పరిధిలోని అమీనా అబ్బాస్ నగర్ రైతు బజార్లో సమస్యలు రోజురోజుకూ తీవ్రరూపం దాలుస్తున్నాయి. ముఖ్యంగా ఉల్లిగడ్డల వ్యాపారస్తులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వినియోగదారులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. వ్యాపారులకు కేటాయించిన షెడ్లలోనే వ్యాపారం చేయాల్సి ఉండగా, కొందరు అదనంగా షెడ్లు ఆక్రమించుకుని, వినియోగదారులు నడిచే మార్గాల్లోకి ముందుకు వచ్చి వ్యాపారం చేస్తున్నారు. దీంతో రైతు బజార్‌లో రాకపోకలకు అంతరాయం కలుగుతోంది.ఇంకా కొంతమంది వ్యాపారస్తులు ప్రజలు ఉన్నప్పటికీ బహిరంగంగా ధూమపానం చేస్తుండడం వినియోగదారులను ఆగ్రహానికి గురిచేస్తోంది. మునీర్ భాష అనే వ్యాపారి బహిరంగంగానే ధూమపానం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇంకా తాగునీటి కొరత, వీధి దీపాల సమస్య, సీసీ కెమెరాల పరిశుభ్రత, నిత్యం ఆవుల సంచారం లేమి వంటి



అంశాలు వినియోగదారులు మరియు వ్యాపారస్తులను ఇబ్బంది పెడుతున్నాయి. సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల గతంలో మొబైల్ ఫోన్ దొంగతనాలు కూడా జరిగినట్లు ఫిర్యాదులు ఉన్నాయని తెలుస్తోంది. అలాగే, బాత్రూం సదుపాయాలకు సరైన నీటి సరఫరా లేకపోవడం పెద్ద సమస్యగా మారింది. మున్సిపల్ వాటర్ సరఫరా తక్కువగా ఉండటం, మోటార్ సామర్థ్యం తక్కువగా ఉండటం కారణంగా నీటి సమస్య తీవ్రంగా ఉందని అధికారులు తెలిపారు. అయితే మున్సిపల్ వాటర్ వస్తున్నప్పుడు వాటిని గుంజు సామర్థం గల మోటారు లేకపోవడం వల్ల నీటి తీవ్రత ఉందని అధికారి తెలిపారు. ఎస్టేట్ కార్యాలయానికి సంబంధించిన పీవోపీ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. బడ్జెట్ లేకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయని అధికారులు చెబుతున్నప్పటికీ, గతంలో కొన్ని బిల్లులు మంజూరైనట్లు సమాచారం రావడంతో ఈ పనులు ఎందుకు పూర్తి కాలేదనే సందేహం వ్యక్తమవుతోంది. ఈ సమస్యలపై ఇప్పటివరకు అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై వినియోగదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించి, రైతు బజార్‌లో సౌకర్యాలను మెరుగుపరచాలని అన్ని సమస్యలు తొలిగితే ఈ రైతు బజార్ కూడా కర్నూల్ లో రెండో స్థానాన్ని పొందుతుందని విశాలంగా ఉన్న ఈ రైతు బజార్ పై అధికారులు దృష్టి పెట్టాల్సిన అంశం ఎంతైనా ఉందని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.

## బనగానపల్లెలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటన

– పాత ఎమ్మార్వో భవన పునరుద్ధరణ పనుల పరిశీలన



**బనగానపల్లె, ఏప్రిల్ 12 ప్రభాత వార్త :** రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి బనగానపల్లె పట్టణంలో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పాత ఎమ్మార్వో కార్యాలయం, ప్రస్తుతం ఆర్డీవో కార్యాలయంగా ఉపయోగంలో ఉన్న భవనాన్ని సందర్శించారు. భవనంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను మంత్రి ప్రత్యక్షంగా పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులకు పలు సూచనలు చేశారు. పురాతన భవనమై ఉండడంతో మరమ్మత్తులు అత్యంత జాగ్రత్తగా చేపట్టాలని, భవన అసలు నిర్మాణ శైలిని కాపాడుతూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పునరుద్ధరణ పనులు సమయానికి పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరేంద్ర నాథ్ రెడ్డి ఇన్చార్జి ఎంఆర్ఓ పవన్ కుమార్ రెడ్డి పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మనవత్వాన్ని చాటుకున్న డాక్టర్. శంకర్‌శర్మ



**కర్నూలు సీటీ ఏప్రిల్ 12 ప్రభాతవార్త :** ధనవంతులు పేదలకు సహాయం చేయడం సమాజానికి ఎంతో ముఖ్యమని కర్నూలు కు చెందిన ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ తెలిపారు. గాయత్రీ ఎస్టేట్ లోని గురుదత్త పాలీక్లినిక్ లో డాక్టర్. శంకర్ శర్మ పేద వృద్దులకు సహాయం చేశారు. బుధవార పేటకు చెందిన ఆదరణ డే కేర్ సెంటర్ కు చెందిన 50 మంది వృద్దులకు డాక్టర్. శంకర్ శర్మ గొడుగులు, పాదరక్షలు అందజేశారు. ప్రస్తుతం ఎండాకాలం ఎక్కువగా ఉన్నందున చిన్నారులు, వృద్దులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఉదయం11 గంటల తర్వాత మధ్యాహ్నం 3 గంటల లోపు అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదన్నారు. మంచి నీరు, చల్లని పానియాలతో పాటు రాగి జావా తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం యుద్ధం కారణంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి పేదలపై భారం పడినందున వృద్ధులకు తనవంతు సహాయం చేశానని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. ఈకార్యక్రమంలో ఆదరణ నిర్వాహకులు రంజిత్ పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో.. అల్లుడు కత్తితో దాడి



**నంద్యాల, ఏప్రిల్ 12,ప్రభాతవార్తప్రతినిధి :** మండల కేంద్రమైన శిరువెళ్ల ఎస్సి కాలనీలో కుటుంబ కలహాలతో కట్టుకున్న బార్య అమె తండ్రిపై అల్లుడు విసక్షణారహితముగా దాడి చేయగా గాయలపాలైన వారిని నంద్యాలప్రభుత్వం అసుపత్రికి తరలించినట్లు యస్ఐ మదుసూదన్ చెప్పారు. అయన తెలిపాన వివరాల మేరకు శిరెవెళ్ల గ్రామంలో శనివారము రాత్రి ప్రొద్దుపోయిన పిదప ఎస్సి కాలనిలో ఇట్టి వెవకటేశ్వర్లు ,సంజమ్మపై అల్లుడు చంద్రశేఖరు కత్తితో దాడి చేవాడని యస్ఐ చెప్పారు.ఈ ఘనటలో సంజమ్మకు ,వెంకటేశ్వర్లుకు తీవ్రగాయాలు కాగా వీరిని నంద్యాల ప్రభుత్వమ అసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు యస్ఐ మదుసూదన్ చెప్పారు.

## యాగంటి దేవస్థానానికి రూ.10,116 విరాళం

**బనగానపల్లె, ఏప్రిల్ 12 ప్రభాత వార్త :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి గుంటూరు నివాసులు శ్రీమతి బేబీ జయశ్రీ మరియు ఆమె తండ్రి హరి కుమార్ రూ.10,116లను విరాళంగా అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ చైర్మన్ బండి మోళీశ్వర రెడ్డి, ఈవో పాండురంగారెడ్డి స్వీకరించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, రాఘవేంద్ర శర్మ, దేవేంద్ర శర్మ, ప్రవీణ్ శర్మతో పాటు ఆలయ సిబ్బంది రమేష్ బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.